# తౌహీద్ –మూడవ స్థాయి – అభ్యాసాలు

## ( منهج التوحيد - المستوى الثالث تمارين)

[ తెలుగు – Telugu – التلغو ]

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالربوة – قسم التعليم


అనువాదం : ముహమ్మద్ కరీముల్లాహ్

పునర్విమర్శ : షేఖ్ నజీర్ అహ్మద్



2009 - 1430

islamhouse.com

# ( منهج التوحيد - المستوى الثالث تمارين )

« باللغة التلغو »

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالربوة – قسم التعليم

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

2009 - 1430

islamhouse.com

بسم الله الرحمن الرحيم

# అల్ షిర్క్ (దైవత్వంలో భాగస్వామ్యం)

## నిర్వచనం:

**అల్లాహ్ యొక్క దైవత్వంలో భాగస్వామ్యం ఉన్నదని విశ్వసించటం.**

## షిర్క్ అనేది ఘోరాతిఘోరమైన మహాపాపం, ఎందుకంటే:

1) **పోలిక (సాదృశ్యం) -** అది సృష్టికర్తను సృష్టితో పోల్చుతున్నది.

2) **క్షమింపబడదు** – అల్లాహ్ ఈ ఘోరాతిఘోరమైన పాపాన్ని క్షమించనని ప్రకటించెను.

3) **స్వర్గ ప్రవేశం నిషేధింపబడెను** – ముష్రిక్ లకు (దైవత్వంలో భాగస్వామ్యం కల్పించేవారికి) స్వర్గప్రవేశం నిషేధింపబడెనని అల్లాహ్ ప్రకటించెను.

4) **పుణ్యకార్యాలు వ్యర్థమగును** – షిర్క్ వలన పుణ్యకార్యాలన్నీ (మంచి పనులన్నీ) వ్యర్థమగును, నిరుపయోగమైపోవును.

5) **రక్షణ పోగొట్టును –** ముష్రిక్ ల యొక్క ప్రాణసంపదలకు ధర్మశాసన రక్షణ లేదు.

6) **ఘోరాతిఘోరమైనది –** షిర్క్ అనేది మహాపాపాలన్నింటిలో ఘోరాతిఘోరమైనది.

7) **షిర్క్ అనేది ఒక లోపం,** కొరత, అసంపూర్ణం, అపరాధం, తప్పు, దోషం.

بسم الله الرحمن الرحيم

# అల్ షిర్క్ (బహుదైవాలపై విశ్వాసం)

**నిర్వచనం:**

**షిర్క్ (బహుదైవాల పై విశ్వాసం):** అల్లాహ్ యొక్క ఏకదైవత్వంలో భాగస్వామ్యం కల్పించటం.

**షిర్క్ లోని తరగతులు:** రెండు

**1) షిర్క్ అక్బర్ (ఘోరమైన షిర్క్)** : దీని వలన

**అ) ఇహలోకంలో:** ముస్లిం అనే అర్హతను కోల్పోతాడు.

**ఆ) పరలోకంలో:** నరకాగ్నిలో శాశ్వత నివాసం.

**2) షిర్క్ అస్గర్ (అల్పమైన షిర్క్)**

**అ) పైకి కనబడేది:**

- **మాటలలో:** అల్లాహ్ పై కాకుండా ఇతరులపై ప్రమాణం చేయటం
- **చేతలలో:** సంరక్షణ కోసం తాయోత్తులు కట్టుకోవటం.

**ఆ) పైకి కనబడనిది (గోప్యమైనది):** రియాకారీ, షోఆఫ్, పేరుప్రఖ్యాతుల కోసం

- **మనస్సులో దాగి ఉన్న సంకల్పాలు:** ఇతరుల ముందు గొప్ప చూపటం కోసం

**ఘోరమైన మరియు అల్పమైన షిర్క్ ల మధ్య ముఖ్యమైన భేదాలు:**

**ఘోరమైన షిర్క్:**

1) ఇస్లాం నుండి బహిష్కరింపజేయును.
2) నరకాగ్నిలో శాశ్వతంగా ఉంచును.
3) ప్రాణసంపదలపై ధర్మ రక్షణ తొలగించును.
4) పుణ్యకార్యాలన్నించికీ విఘాతం కల్పించును, అడ్డుపడును.

**అల్పమైన షిర్క్:**

అలా చేయదు, కాని పై వాటికి మార్గమగును.

بسم الله الرحمن الرحيم

# అల్ కుఫ్ర్ (అవిశ్వాసం)

## నిర్వచనం:

**కుఫ్ర్ (అవిశ్వాసం):** అనేది ఈమాన్ (విశ్వాసానికి) వ్యతిరేకం

**కాబట్టి ఇది:** – ఈమాన్ కు విరుద్ధమైన ఆలోచనలు, మాటలు లేక పనులు.

**కుఫ్ర్ లోని తరగతులు:** రెండు

1) **కుఫ్ర్ అక్బర్ (ఘోరమైన అవిశ్వాసం)** : ఐదు రకాలు

1) నిరాకరించటం (ఖండించటం) 2) తిరస్కరించటం 3) అనుమానించటం 4) తిరిగిపోవటం 5) కపటత్వం

2) **కుఫ్ర్ అస్గర్ (అల్పమైన అవిశ్వాసం)**

**ఉదాహరణ:** అల్లాహ్ యొక్క దయాదాక్షిణ్యాలపై అవిశ్వాసం, ముస్లింలతో పోట్లాడటం, అల్లాహ్ పై కాకుండా ఇతరులపై ప్రమాణం చేయటం ...... మొదలైనవి.

**ఘోరమైన మరియు అల్పమైన అవిశ్వాసాల మధ్య ముఖ్యమైన భేదాలు:**

**ఘోరమైన అవిశ్వాసం:**

1) ఇస్లాం నుండి బహిష్కరింపజేయును.
2) నరకాగ్నిలో శాశ్వతంగా ఉంచును.
3) ప్రాణసంపదలపై ధర్మ రక్షణ తొలగించును.
4) తీవ్రమైన శత్రుత్వాన్ని అనివార్యం (తప్పనిసరి) చేయును.

**అల్పమైన అవిశ్వాసం:**

అలా చేయదు.

بسم الله الرحمن الرحيم

# అన్నిఫాఖ్ (కపటత్వం)

## నిర్వచనం:

ఇస్లాం మరియు మంచి ఉద్దేశ్యాలను పైకి చూపుతూ, ప్రదర్శిస్తూ అవిశ్వాసాన్ని మరియు దుష్టాలోచనలను మనసులో దాచటం.

**కపటత్వపు భాగాలు:** రెండు

**1) సైద్ధాంతిక, తాత్విక కపటత్వం**: ఆరు రకాలు

1) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అబద్ధాలు పలికేవారని ఆరోపించటం.
2) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా పంపబడిన వాటిలో కొన్నింటిని నిరాకరించటం.
3) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను అసహ్యించుకోవటం.
4) ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం ద్వారా పంపబడిన వాటిలో కొన్నింటిని అసహ్యించుకోవటం
5) ఇస్లాం క్షీణించటాన్ని చూసి సంతోషించటం మరియు ఆహ్లాదం చెందటం.
6) ఇస్లాం విజయాన్ని ఏవగించుకోవటం, అసహ్యించుకోవచం, అప్రీతి చెందటం.

**2) ఆచరణాత్మక కపటత్వం**: ఐదు ఆచరణలు

1) మాట్లాడినప్పుడు అబద్ధాలు పలుకుతాడు.
2) ఒప్పందం, ఒడంబడిక చేసినప్పుడు మోసగిస్తాడు, వమ్ము చేస్తాడు.
3) వాగ్దానం చేసినప్పుడు భగ్నం చేస్తాడు, ఉల్లంఘిస్తాడు.
4) పోట్లాడినప్పుడు సత్యం నుండి పక్కకు మళ్ళుతాడు, సత్యాన్ని ఉల్లంఘిస్తాడు
5) మస్జిద్ లో నమాజు చదవటంలో బద్ధకిస్తాడు, నిర్లక్ష్యం చూపుతాడు.

**రెండింటికి మధ్య ఉన్న ముఖ్యమైన భేదాలు:**

| | **సైంద్ధాంతిక కపటత్వం** | **ఆచరణాత్మక కపటత్వం** |
|---|---|---|
| 1 | ఇస్లాం నుండి బహిష్కరింపజేయును | చేయదు |
| 2 | విశ్వాసపరంగా అంతర్గతమైన మరియు బహిరంగమైన విరుద్ధం, వ్యత్యాసం | ఆచరణ పరంగా........ |
| 3 | ఒక విశ్వాసి ఎట్టి పరిస్థితులలోను చేయడు | కొన్ని చేస్తుండ వచ్చు |
| 4 | దీనికి గురైన వ్యక్తి సాధారణంగా పశ్చాత్తాప పడడు, ప్రాయశ్చితం చేసుకోడు. | పశ్చాత్తాప పడవచ్చు. |

بسم الله الرحمن الرحيم

# అల్ బిదాఅ (నూతన కల్పితం)

## నిర్వచనం:

పూర్వ ఉపమానం లేకుండా క్రొత్తగా దేనినైనా సృష్టించటం.

**నూతన కల్పితాల భాగాలు:** రెండు

**1) అలవాట్లలో**: క్రొత్తవాటిని కనిపెట్టడం (అనుమతింపబడినది) ఉదా కారు, విమానం...

**2) ధర్మంలో**: ధర్మంలో నూతన కల్పితాలు కనిపెట్టడం (నిషేధింపబడినది)

## నిషేధింపబడిన నూతన కల్పితాల రకాలు:

**1) సైద్ధాంతిక, తాత్విక పలుకుల నూతన కల్పితాలు**

ఉదాహరణ – దివ్యఖుర్ఆన్ కూడా సృష్టింపబడినదే అని వాదించటం.

**2) ఆరాధనలలో నూతన కల్పితాలు**

అల్లాహ్ లేక రసూలుల్లాహ్ (అల్లాహ్ యొక్క సందేశహరుడు) సల్లల్లాహు అలైహి వసల్లం బోధించని పద్ధతులలో నూతనంగా ఆరాధనలు ఆచరించటం.

**అది నాలుగు విధాలు:**

1) ఆరాధనల యొక్క **ప్రధాన నియమాలలో**

2) ఏదైనా ఇస్లామీయ ఆరాధనకు **అదనపు విషయాలు జతచేయటం**

3) ఏదైనా ఇస్లామీయ ఆరాధనను **నూతన పద్ధతులలో ఆచరించటం**

4) ఏదైనా ఇస్లామీయ ఆరాధనకు **ప్రత్యేక సమయాన్ని నూతనంగా నిర్ణయించటం**

## నూతన కల్పితాలకు సంబంధించి ఇస్లామీయ ధర్మాజ్ఞలు:

**నాలుగు స్థాయిలలో**

1) తెలిసీ చేస్తున్న అవిశ్వాసం (ఘోరమైన అవిశ్వాసం) – ఉదా సమాధుల ఆరాధనలు

2) బహుదైవారాధనకు చేర్చే మార్గం: ఉదా సమాధులపై కట్టడాలు కట్టడం

3) సైద్ధాంతిక అవిశ్వాసం (ఫిస్ఖ్) : ఘోరమైన పాపం చేసినవారిని కాఫిర్ లేదా పూర్తి మోమిన్ అని చెప్పటం

4) పాపం: సూర్యకాంతిలో ఉపవాసం ఉండటం.